ముగిసిన సీనియర్ సిటిజన్ల క్రీడా పోటీలు

అర్బన్ బ్యాంకు చైర్మన్ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా బహుమతులు అందుకుంటున్న సీనియర్ సిటిజన్లు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ) : ఆల్ఇండియా సీనియర్ సిటిజన్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూనియర్ కళాశాల మైదానంలో రెండు రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా చేసిన సమావేశంలో అర్బన్ బ్యాంకు చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. సీనియర్ సిటిజన్లందరూ బ్యాంకునకు ఆత్మీయులేనన్నారు. సిటిజన్లు విధిగా బ్యాంకు ఖాతాలు తీసుకుని పొదుపు చేసుకోవాలని సూచించారు. విజేతలకు అభినందనలు తెలిపారు. డబ్బులకు భద్రత కల్పించేది అర్బన్ బ్యాంకు అన్నారు. బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిటిజన్ సంస్థ అధ్యక్షుడు చేపూరి బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి జనపాల శంకరయ్య, దొంత దేవదాస్, ఉపాధ్యక్షుడు శ్రీగాథ మైసయ్య, గౌరిశెట్టి ఆనందం, రామరాజు, నారాయణ, కైలాసం, లక్ష్మణ్‌రావు, శేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫోన్‌లో మైనర్లు అశ్లీల చిత్రాలు చూస్తే చట్టరీత్యా చర్యలు

గంభీరావుపేట/ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 6: మండలంలోని నర్మాల, మల్లారెడ్డిపేట గ్రామాలకు చెందిన ఇద్దరు అశ్లీల చిత్రాలు చూడడమే కాకుండా యాప్‌లలో అప్‌లోడ్ చేస్తున్న వారిని గుర్తించి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని గురువారం సీఐ శ్రీనివాస్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మైనర్ పిల్లలు పోర్న్ వీడియోలు చూడడమే కాకుండా వాటిని ఇన్‌స్టాగ్రామ్, తదితర ఆన్‌లైన్ యాప్‌లలో అప్‌లోడ్, డౌన్లోడ్ చేస్తున్నారన్నారు. అలాంటి వారిని అధునాతన టెక్నాలజీతో గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటూ కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. వీరితో ఎస్ఐ శ్రీకాంత్ ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ కొత్త అరుణ్, S/o. రాజం, R/o. ఎల్లారెడ్డిపేట గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన భూస్థలం, దీని యొక్క విస్తీర్ణం: 968 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు 59/A/1/1, 59/A/1/1/1, 59/A/1/1/1/1, 59/A/1/1/1/1/1, 59/A/1/1/1/1/1/1, H.No. 10-160/D, చర్చి దగ్గర, ఎల్లారెడ్డిపేట గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనభాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 06-01-2025 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్.సి., ఎల్.ఎల్.బి.,
సిద్దార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

నమస్తే తెలంగాణ CLASSIFIED

పాస్‌పోర్టు పోయింది

★ అజ్మీర అమృతలాల్ S/o. కిషన్, H.No. 4-78, బుగ్గ రాజేశ్వర తండా, అక్కాపల్లి, మం॥ ఎల్లారెడ్డిపేట్, రాజన్న సిరిసిల్ల జిల్లా. నా పాస్‌పోర్టు అక్కపల్లి నుండి ఎల్లారెడ్డిపేటకు వస్తుండగా పోయింది. దొరికిన వారు సంప్ర॥ 86399 69258.
NTK-0000

CHANGE OF NAME

★ I, AYESHA MOHAMMADI (Old name) W/o. Syed Khalid Mohiuddin, D/o. Mohammad Jaleel Pasha, H.No. 6-2-716, Hussainipura, Karimnagar dist. my name was changed to SYEDA AYESHA MOHAMMADI (NEW NAME)
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఎస్ఎఫ్ఐ జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

అధ్యక్షుడు రాకేశ్, కార్యదర్శి ప్రశాంత్

కలెక్టరేట్, ఫిబ్రవరి 6 : భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా నాల్గోవ మహాసభలు ఈ నెల 5, 6 తేదీల్లో ఘనంగా జరిగాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగారపు రజనీకాంత్ తెలిపారు. ఈ సభలో నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా కుర్ర రాకేశ్, జిల్లా నూతన కార్యదర్శిగా మల్లారపు ప్రశాంత్‌ను ఎన్నుకున్నట్లు వెల్లడించారు. 15 మందితో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారని పేర్కొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా జాలపల్లి మనోజ్, గుండెల్లి కల్యాణ్, సహాయ కార్యదర్శిగా పెండేలా ఆదిత్య, సంజన ఎన్నికయ్యారన్నారు. కాగా, జిల్లా మహాసభకు 200 మంది విద్యార్థి ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు గాలిపెల్లి యువకుడు

హర్షవర్ధన్

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 6 : మండలంలోని గాలిపెల్లి గ్రామానికి చెందిన రామగిరి హర్షవర్ధన్ సీనియర్ రాష్ట్రస్థాయి క్రీడాకారుడు కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడని గ్రామానికి చెందిన ఈతరం యూత్ అధ్యక్షుడు నరేశ్ గురువారం తెలిపారు. గ్రామీణ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచగా సెలెక్టర్లు ఆయనను రాష్ట్ర స్థాయి సీనియర్ టీంకు ఎంపిక చేశారని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఈ నెల 4 నుంచి 7 వరకు జరుగుతున్న క్రీడల్లో పాల్గొన్నాడని తెలిపారు. గ్రామానికి చెందిన యువ క్రీడాకారుడు రాష్ట్రస్థాయికి ఎంపివడంపై ఈ తరం యూత్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

మైసమ్మ చెరువు పరిశీలన

చెరువును పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 6: సింగారంలోని మైసమ్మ చెరువు అడుగంటుతోందని దీంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఉన్నదని గ్రామస్తులు అధికారులకు మొర పెట్టుకున్నారు. గురువారం చెరువు నింపేందుకు గల అవకాశాలపై నీటి పారుదల శాఖ డీఈ నర్సింగ్, ఏఈ భాస్కర్ రెడ్డి కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇక్కడ చెరువు కమిటీ చైర్మన్ నారాయణ, ఉస్మాన్, యాదగిరిలున్నారు.

జాతీయ రహదారి అలైన్‌మెంట్ మార్చండి

- కేంద్ర మంత్రి గడ్కరీని కలిసిన మాజీ మంత్రి కేటీఆర్

కేంద్ర మంత్రి గడ్కరీకి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ) : సూర్యపేట నుంచి సిద్దిపేట మీదుగా సిరిసిల్ల వరకు నిర్మించనున్న జాతీయ రహదారి 365బీని కోరుట్ల వరకు పొడిగించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న కృషి ఫలించనున్నది. ఈ మేరకు గురువారం ఆయన ఢిల్లీలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి వినతి పత్రం సమర్పించారు. కోరుట్ల, వేములవాడ, సిరిసిల్ల, సిద్దిపేట మీదుగా సూర్యపేట వరకు జాతీయ రహదారి 365బీ నిర్మించాలని గత కేసీఆర్ ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. వినోద్‌కుమార్ ఎంపీగా ఉన్న సమయంలో ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ఈ మేరకు, సూర్యపేట నుంచి జనగామ, బచ్చన్నపేట, దుద్దెడ వరకు రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దుద్దెడ నుంచి సిరిసిల్ల జిల్లా కేంద్రం వరకు మాత్రమే జాతీయ రహదారి పనులు చేపట్టేందుకు అధికారులు డీపీఆర్ రూపొందించారు. కోరుట్ల వరకు పొడిగించినట్లుయితే ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ మీదుగా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ ఇతర రాష్ట్రాలకు రవాణా సౌకర్యం మెరుగు పడనున్నది. ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కేటీఆర్ ఎన్‌హెచ్ 365బీని సిరిసిల్ల వరకే కాకుండా వేములవాడ మీదుగా జగిత్యాల జిల్లా కోరుట్ల వరకు పొడిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అందుకు స్వయంగా కేంద్ర మంత్రి గడ్కరీకి వినతి పత్రం సమర్పించారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించగా, జిల్లా ప్రజల్లో హర్షం వ్యక్తమవుతున్నది. ఈరహదారి పొడిగించినట్లయితే దక్షిణ కాశీ అయిన వేములవాడ, కొండగట్టు పుణ్యక్షేత్రాలతోపాటు కార్మిక క్షేత్రం రవాణా సౌకర్యం పెరిగి అభివృద్ధి జరిగే అవకాశాలున్నాయి.

మారనున్న అలైన్‌మెంట్?

ఎన్‌హెచ్ 365బీ రహదారి దుద్దెడ నుంచి సిరిసిల్ల వరకు విస్తరించేందుకు జాతీయ రహదారుల శాఖ డీపీఆర్ సిద్ధం చేసింది. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద గల రగుడు జంక్షన్ నుంచి మానేరు వాగు వరకు విస్తరించి, వాగుపైన బ్రిడ్జి నిర్మించి తంగళ్లపల్లి పక్కనుంచి రోడ్డు వేయనున్నారు. జాతీయ రహదారి పట్టణం గుండా నిర్మిస్తే భవిష్యత్తులో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని ప్రజలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. వంద ఫీట్లతో నాలుగు వరుసల రహదారి ఉంది. జాతీయ రహదారి విస్తరణ వల్ల మరో యాభై ఫీట్ల రహదారి (సర్వీస్‌రోడ్డు)కోసం భూసేకరణ చేయాల్సి ఉంది. ఈ మార్గంలో ప్రభుత్వ భూముల కన్నా ప్రైవేటు పట్టా భూములే ఉన్నాయి. దీంతో ఖర్చు కూడా భారం కానున్నది. రామప్ప గుట్టల మధ్యన మానేరు నదిపై రాజమహేంద్రవరంలోని ధవళేశ్వరంనదిపై నిర్మించిన రోడ్‌కం రైల్ తరహాలో బ్రిడ్జి నిర్మించాలని కేటీఆర్ గడ్కరీకి సూచన చేశారు. రామప్పగుట్టల మధ్య నుంచి రోడ్‌కం రైల్ బ్రిడ్జి నిర్మిస్తే పట్టణ ప్రజలకు ఇబ్బందులుండవు. భూసేకరణ సమస్య ఉండదని భావిస్తున్నారు. ఊరిబయట నుంచే వేములవాడ, కోరుట్ల గ్రామాలకు జాతీయ రహదారి విస్తరించే అవకాశం ఉంటుంది. పట్టణంలో ప్రైవేటు భూములను తీసుకోవాల్సిన అవసరం అసలే ఉండదు. ఈ విషయమై మాజీ ఎంపీ వినోద్‌కుమార్ గత నెలలో కేంద్ర ప్రభుత్వానికి సూచన కూడా చేసిన విషయం తెలిసిందే. కాగా, జాతీయ రహదారులన్నీ ఊరిబయట నుంచే నిర్మిస్తారు. భవిష్యత్తులో జిల్లా కేంద్రం విస్తరించే అవకాశం ఉన్నందున పట్టణంలో నుంచి కాకుండా రామప్ప గుట్టల మధ్యలో వాగుపైన కేటీఆర్ సూచించనట్లు రోడ్‌కం రైల్ బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని జాతీయ రహదారి కోరుట్ల వరకు విస్తరించడం, మానేరుపై రోడ్‌కం రైల్ బ్రిడ్జి నిర్మించేలా కేంద్ర మంత్రిని కలిసి కేటీఆర్ చేస్తున్న కృషి పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గిరిజన యువతి ప్రతిభ

వీర్నపల్లి, ఫిబ్రవరి 6: మండలంలోని బావుసింగ్‌నాయక్‌తండాకు చెందిన గిరిజన యువతి ప్రతిభ కనబర్చి సంగీత ఉపాధ్యాయురాలిగా ఎంపికైంది. గ్రామానికి చెందిన బట్టు లలిత తన చిన్ననాటి నుంచి సంగీతంపై మక్కువ పెంచుకుంది. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర కాలేజీలో పీజీ పూర్తి చేసింది. అనంతరం మరిమడ్ల ఈఎంఆర్ఎస్‌లో ఔట్ సోర్సింగ్ విధానంలో సంవత్సరం పాటు పనిచేసింది. ఔట్ సోర్సింగ్ సిబ్బందిని ప్రభుత్వం విధుల నుంచి తొలగించడంతో పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించింది. ఇటీవల విడుదల చేసిన తెలంగాణ స్టేట్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఫలితాల్లో సంగీత ఉపాధ్యాయురాలిగా ఎంపికై, దొమకొండలో విధుల్లో చేరింది. ఈ సందర్భంగా బట్టు లలితను గ్రామస్తులు అభినందించారు.

కార్పొరేట్ అనుకూల బడ్జెట్

- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు

కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడుతున్న నాయకులు

కలెక్టరేట్, ఫిబ్రవరి 6 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు విమర్శించారు. ఈ మేరకు గురువారం సిరిసిల్ల బీవై నగర్‌లోని అమృత్‌లాల్ శుక్లా భవన్‌లో ఆయన కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ, బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని, సంక్షేమ రంగాన్ని విస్మరించిన బడ్జెట్‌ను నిరసిస్తూ ఫిబ్రవరి10న చలో హైదరాబాద్‌కు తరలిరావాలని పేర్కొన్నారు. అదానీ, అంబానీ లకు అనుకూలంగా, పేదలు, కార్మికులు, రైతులు, కూలీలకు వ్యతిరేకంగా బడ్జెట్ ఉందన్నారు. బడ్జెట్లో అన్ని సంక్షేమ పథకాలకు కోత విధించారని విమర్శించారు. తెలంగాణకు కేంద్ర బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. సిరిసిల్ల పరిశ్రమకు బడ్జెట్‌లో నిధులు ఎందుకు లేవని, ఇక్కడి పార్లమెంట్ సభ్యుడు కేంద్ర మంత్రి రాజీనామా చేసి తెలంగాణ తరపున పోరాడాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ, జిల్లా ఉపాధ్యక్షుడు మూషం రమేశ్, అన్నల్‌దాస్ గణేశ్, ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సూరం పద్మ, జవ్వాజీ విమల, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎర్రవల్లి నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆదిత్య, వివిధ ప్రజాసంఘాల నాయకులు నక్క దేవదాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం

దాసరి రమేశ్‌కు చెక్కును అందిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, ఫిబ్రవరి 6 : తంగళ్లపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన దాసరి రమేశ్‌కు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థిక సాయం అందజేశారు. నేరెళ్ల గ్రామానికి చెందిన దాసరి రమేశ్,లలిత దంపతుల పాప బుధవారం ప్రమాదవశాత్తు మరణించగా, బాధిత కుటుంబానికి బుధవారం రాత్రి తక్షణ సహాయం కింద రూ.లక్ష అందజేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం మరో రూ.లక్ష రూపాయల చెక్కును అందజేశారు.

అసభ్యంగా ప్రవర్తించిన ఒకరికి ఏడాది జైలు

వేములవాడ, ఫిబ్రవరి 6 (బోయినపల్లి): మహిళతో అసభ్యంగా ప్రవర్తించి కుటుంబ సభ్యులను కూడా చంపుతానని బెదిరించిన కేసులో వేములవాడ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఏడాది జైలు శిక్ష, రూ.7వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారని బోయినపల్లి ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2016 సంవత్సరంలో ఎడపల్లి స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కన్నం రాజుపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించామని పేర్కొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 6: మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు ఒక ద్విచక్ర వాహనదారుడిని ఢీకొట్టగా అతడికి స్వల్పగాయాలయ్యాయి. తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. స్థానికుల కథనం ప్రకారం, దుమాలకు చెందిన బైరి సతీశ్ తన స్కూటీపై కొత్త బస్టాండ్ ఆవరణ నుంచి బయటకు వస్తుండగా, ఒక ఆర్టీసీ బస్సు ప్రయాణ ప్రాంగణంలోకి వెళ్తూ వెనుక నుంచి ఢీకొట్టింది. బస్సు స్వల్ప వేగంతో ఉండడడంతో ద్విచక్ర వాహన దారుడికి స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు.

వృద్ధాశ్రమంలో చేరిక

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 6 : తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలోని అమ్మా అనాథ వృద్ధాశ్రమంలో అనాథ వృద్ధురాలిని చేర్పించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని 5వ వార్డుకు చెందిన వృద్ధురాలు కూకట్ల రాజవ్వ(85) పోషించే వారు లేక దీన స్థితిలో ఉంది. వృద్ధురాలి మేనల్లుడు కూకట్ల తిరుపతి ద్వారా విషయం తెలుసుకున్న తంగళ్లపల్లి గ్రామానికి చెందిన ఎడమల శ్రీధర్ రెడ్డి, లింగాల జలందర్ జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజంకు సమాచారం అందించారు. దీంతో వారు అమ్మా అనాథ వృద్ధాశ్రమం నిర్వాహకులకు వృద్ధురాలిని అప్పగించారు.

బీసీ సాధికారిత మండలాధ్యక్షుల నియామకం

నియామక పత్రం అందిస్తున్న రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కొండ దేవయ్య, జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్

వేములవాడ, ఫిబ్రవరి 6: జిల్లాలోని మండలాలకు బీసీ సాధికారిత సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను నియమించి నియామక పత్రాల ను అందజేసినట్లు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కొండ దేవ య్య, జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ గురువారం తెలిపారు. వేములవాడ అర్బన్ అధ్యక్ష, కార్యదర్శులుగా పెరుగు ఎల్లయ్య, ముధారి తిరుపతి, వేములవాడ రూరల్ లింగంపల్లి దేవయ్య, మార్గం అనిల్ యాదవ్, చందుర్తి ముద్రకోల వెంకన్న, గొల్లపల్లె పర్శగౌడ్, కోనరావుపేట కాసవేని మహేశ్, దుర్గం మహేశ్, రుద్రంగి దువ్వాక గంగాధర్, రాచకొండ భాస్కర్, బోయినపల్లి మెరుపుల మహేశ్, సామనపల్లి అనిల్, ముస్తాబాద్ పూల్లూరి శ్రీనివాస్, మిడిదొడ్డి యాదగిరి, గంభీరావుపేట సింగారం నాగరాజు, కొలనూరు వేణు గోపాలచారి, ఇల్లంతకుంట గజ్జల రాజశేఖర్ గౌడ్, ఎంద్రే చందన్, తంగళ్లపల్లి కందుకూరి రామాగౌడ్, చండి దేవేందర్, ఎల్లారెడ్డిపేట పిల్లి కిషన్, సింగారం దేవరాజు, వీర్నపల్లి దాడి నరసయ్య, భూత శ్రీనివాస్‌ను నియమించి నియామక పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

వీర్నపల్లి, ఫిబ్రవరి6:మండలంలోని శాంతినగర్‌కు చెందిన కమటం కార్తీక్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పీడీ ప్రతాప్‌కుమార్ తెలిపారు. ఫిబ్రవరి 7న ఆదిలాబాద్‌లో జరిగే సీనియార్ కబడ్డీ క్రీడాల్లో సిరిసిల్ల జట్టు తరపున పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. కార్తీక్‌ను పీడీతో పాటు గ్రామస్తులు అభినందించారు.

చలవ పందిళ్లలో వాహనాల పార్కింగ్

రాజన్న సన్నిధికి వచ్చే భక్తుల విడిది కోసం వేములవాడ గుడి చెరువు పార్కింగ్ స్థలంలో వేసిన చలువ పందిళ్లు వాహనాలకు పార్కింగ్‌గా మారాయి. ఎండలు కాస్త ఎక్కువగా ఉండడంతో చలవ పందిళ్ల కింద వాహనాలు నిలుపుదల చేయడంతో భక్తులు విడిది చేసేందుకు ఇబ్బంది పడ్డారు. -వేములవాడ, ఫిబ్రవరి 6

ఆరోగ్య పరీక్షలతో నిధులు కాజేసే యత్నం

- సీఐటీయూ భవన నిర్మాణ రంగం జిల్లా కార్యదర్శి శ్రీధర్

వేములవాడ, ఫిబ్రవరి 6(బోయినపల్లి): కార్మికులకు ఆరోగ్య పరీక్షల పేరుతో లేబర్ బోర్డులోని నిధులు కాజేసే ప్రయత్నం చేస్తున్నారని సీఐటీయూ భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి భవన నిర్మాణ కార్మికుడికీ ఆరోగ్య పరీక్షల పేరిట రక్త నమూనాలు సేకరిస్తూ తూతూ మంత్రంగా రిపోర్టులు తయారుచేసి లేబర్ సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను కాజేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వైద్యం చేస్తామని గ్రామాలకు వస్తే వారిని తిప్పి పంపాలని సీఐటీయూ పక్షాన పిలుపునిస్తున్నామని తెలిపారు. ఇక్కడ ఆయనతోపాటు భవన నిర్మాణ కార్మిక రంగం కార్మికులు బొజ్జ శ్రీనివాస్, గుంటి రాజు, ఎడవెల్లి శ్రీనివాస్, బొడ్డు దుర్గేషం, బాబు, వీరేశం తదితరులున్నారు.

బీఆర్ఎస్ సీనియర్ నేత రఘువర్మ హఠాన్మరణం

- శోక సంద్రంలో కుటుంబం
- బీఆర్ఎస్ నేతల పరామర్శ
- పార్టీ అండగా ఉంటుందని భరోసా

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో రఘువర్మ (ఫైల్)

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 6: తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చిలుక రఘువర్మ (35) హఠాన్మరణం చెందారు. బుధవారం రాత్రి గుండెపోటు రావడంతో ఇంట్లోనే మృతి చెందాడు. రఘువర్మ, కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజ్జి భీంకార్ రాజన్న, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, బీఆర్ఎస్ సీనియర్ నేత బొల్లి రామ్మోహన్, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, పడిగెల రాజు, బండి జగన్, కొయ్యాడ రమేశ్, మాట్ల మధుతో పాటు పార్టీ నేతలు చేరుకొని రఘువర్మ భౌతిక కాయానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. రఘువర్మ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కాగా 2009లో పార్టీలో చేరిన రఘు వర్మ, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడు. బీసీ సెల్ మండలాధ్యక్షుడుగా పనిచేశాడు. 2004-2006 మధ్యలో సినీ ఆర్టిస్ట్‌గా పనిచేశాడు. రఘు మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

పార్టీ నేతల ఔదార్యం

రఘు వర్మ కుటుంబానికి పార్టీ నేతలు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తక్షణ సహాయం కింద బీఆర్ఎస్ సీనియర్ నేత బొల్లి రామ్మోహన్ రూ.10 వేలు, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి రూ.5 వేలు అందజేశారు. వీటితోపాటు పలువురు పార్టీ నేతలు ఆర్థిక సాయం అందించారు.

రఘువర్మ మృత దేహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రెండో ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు
- కలెక్టరేట్ ఎదుట ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఎన్ఎంలు

కలెక్టరేట్, ఫిబ్రవరి 6: జిల్లాలో రెండవ ఏఎన్ఎంలుగా సేవలందిస్తున్న ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్ ఎదుట ఏఎన్ఎంలు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఏవో రాంరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ, రాష్ట్ర ఏఐటీయూసీ పిలుపులో భాగంగా జిల్లా కలెక్టరేట్ ఎదుట, వైద్యారోగ్య శాఖ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టామని వెల్లడించారు. 18 సంవత్సరాలుగా పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీల్లో రెండవ ఏఎన్ఎంలుగా సేవలందిస్తున్న వారిని రెగ్యులర్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, ఏఎన్ఎంలు ఎన్ స్వప్న దేవి, పీ వినోద, జీ మంజుల, బీ సరిత, పీ పుష్పలత, జీ రాజేశ్వరి, బీ పూజిత, వీ సువర్ణ, వీ భారతి, ఎన్ పుష్పలత, జే అమృతాదేవి, ఎం సుజాత, ఏ పద్మ, శ్యామల, రత్తమ్మ, రజిని, ఎన్ ఇందిర, డీ అరుణ, తదితర